ఖరీఫ్ పంటల్లో వ్యవసాయ సూచనలు (జోన్ 10)

**ఆంధ్ర ప్రదేశ్**

వరి

- వేసవిలో మట్టి పరీక్షలు చేయించుకొని మరియు వేసవి దుక్కులు చేసుకోవాలి అందువల్ల చీడ పీడల వృద్ధి తగ్గుతుంది
- కరోనా వైరస్ వలన కూలీల కొరత ఉన్న వరి పండించే ప్రాంతాలలో వరి నాట్లు వేయు పద్దతికి (30 కి/ఎకరానికి)ప్రత్యాన్మాయ పద్దతులైన మెట్ట వరి సాగు పద్ధతి (20 కి/ఎకరానికి ), "శ్రీ" వరి సాగు పద్ధతి(2 కి/ఎకరానికి) మరియు యంత్రాల ద్వారా వరి నాట్లు వేయు పద్ధతి (10-12 కి/ఎకరానికి) మొదలగు పద్దతులు రైతులు అవలంబించినట్లు అయితే కాలం వృదా కాకుండా వరిలో తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు సాదించవచ్చు.
- వరి పండించే రైతులు వరి నాట్లు వేయు పద్దతికి ప్రత్యామ్నాయ పద్దతులైన గొర్రు ద్వారా విత్తనము వెదపెట్టు పద్ధతి (మెట్ట వరి సాగు) (లేదా) పొలంలో దమ్ము చేసిన తరవాత డ్రమ్ సీడర్ ద్వారా విత్తనమువెదపెట్టు పద్ధతి మొదలగు పద్దతులు రైతులు అవలంబించినట్లు అయితే తక్కువ మంది కూలీలలతో, తక్కువ నీటితో సరైన సమయంలో వరిని పండించవచ్చు.
- నేలలో భూసారం పెరగడానికి వరికి ముందు పచ్చి రొట్ట ఎరువులైన జనుము, జీలుగ, పిల్లిపెసర, బొబ్బర్లు మొదలగు పంటలను సాగు చేయాలి.
- ఈనిర్బంద (లాక్ డౌన్) సమయంలో ఏదైన కారణాల వలన సరైన సమయంలో రైతులకు వరి విత్తనాలు వ్యవసాయ శాఖ మరియు విత్తన సంస్థల ద్వారా లభించకపోతే, రైతులు తమ విత్తనాలను కూడా వాడుకోవచ్చు కానీ విత్తనాలను వాడే ముందు తప్పని సరిగా విత్తన మొలక శాతం గమనించుకోవాలితదనుగునంగా విత్తన మోతాదును పెంచుకోవాలి.
- వరి నీటి ముంపుకు గురైయియ్యే ప్రాంతాలలో, నీటి ముంపుకు మరియు కోత సమయంలో పడిపోకుండా తట్టు కొనే వరి రకాలైన యం.టి.యు -1161, యం.టి.యు -1064, యం.టి.యు -1140, యం.టి.యు -1172 మరియు స్వర్ణ సబ్-1 మొదలగు రాకలను ఎంపిక చేసుకోవాలి.
- పల్లపు మరియు మురుగు నీరు పోయే సౌకర్యం లేని ప్రాంతాల్లో, యెమ్ టి యు 1061, యెమ్ టి యు 1064, ఆర్ జి, యెల్ 2537 లేదా యెమ్ టి యు 1140 రకాలను యెంచు కోవాలి
- వరిలో విత్తనం ద్వారా సంక్రమించే తెగుల్ల నివారణకు మెట్ట వరి సాగులో కార్బెండిజిమ్ మందును కిలో విత్తనానికి 3 గ్రా,, లేదా దంపనారుమడి లో లీటర్ నీటికి 1 గ్రా, మందును కలిపి, ఆ ద్రావణంలో విత్తనాలను నానబెట్టి నారుమడిలో చల్లుకోవాలి.

- వరి కోత కోసిన వెంటనే విత్తనాలను వాడుకోవాలంటే వరి గింజల్లోని నిద్రావస్థను తొలగించి అధికమొలక రావడానికి లీటర్ నీటికి 6.3 మి.లీ సల్ఫ్యూరిక్ ఆమ్లముతో కలిపి ఆ ద్రావణంలో 24 గంటలు నానబెట్టాలి.
- 5 సెంట్ల నారుమడికి 4.5కిలోల యూరియ, 6.25 కిలోల సింగల్ సూపర్ ఫాస్ఫేట్ మరియు 1.60 కిలోలమ్యూరేట్ ఆఫ్ పోటాష్ మొదలగు ఎరువులను వాడుకోవాలి.
- వరి నారుమడిలో జింక్ లోపాన్ని గమనించిన వెంటనే లీటర్ నీటికి 2 గ్రా, జింక్ సల్ఫేట్ కలిపి వారం రోజుల వ్యవధిలో రెండు సార్లు పిచికారి చేయాలి.
- నారు తీయడానికి 7 నుంచి 10 రోజుల ముందు సెంటు నారుమడికి 160 గ్రా,, కార్బోఫ్యూరాన్ 3జి గుళికలు వేయడం ద్వారా వరి నాట్లు వేసిన తరవాత వచ్చే కాండం తొలుచు పురుగు, ఉల్లికోడు మరియు ఆకు చుట్టు పురుగులను నివారించవచ్చు.
- రైతులు ముదురు నారు నాటవలసి వచ్చినప్పుడు, దిగుబడి తగ్గకుండా ఉండేందుకు ఒక్క చదరపు మీటర్ కి 44కుదుళ్ళు వుండే విధంగా నాటు కోవాలి.
- జీవన ఎరువులైన (బయో ఫెర్టిలైజర్స్) నీలి పచ్చ నాచు, అజొల్ల, అజోస్పైరిల్లమ్, ఫోస్ఫోబాక్టీరియా మొదలగు వాటిని వాడి నత్రజని, భాస్వరం మోతాదులను 10-20 శాతం తగ్గించవచ్చు.
- వరిలో ఆధిక దిగుబడులు సాదించుటకు, 78 కిలోల యూరియ, 150 కిలోల సింగల్ సూపర్ ఫాస్ఫేట్ మరియు 40 కిలోల మ్యూరేట్ ఆఫ్ పోటాష్ మొదలగు ఎరువులను వాడుకోవాలి.యురియాను 3 సమ భాగాలుగా మరియు మ్యూరేట్ ఆఫ్ పోటాష్ ను 2 సమ భాగాలుగా విభజించి వాడాలి. సింగల్ సూపర్ ఫాస్ఫేట్మొత్తం ఎరువును ఆఖరి దమ్ములోనే వేయాలి.
- వరి నాట్లు వేసిన తరవాత వరిలో జింక్ లోపాన్ని గమనించిన వెంటనే లీటర్ నీటికి 2 గ్రా,, జింక్ సల్ఫేట్ కలిపి వారం రోజుల వ్యవధిలో రెండునుంచి మూడు సార్లు పిచికారి చేయాలి.
- వరిలో నాట్లు వేసిన 15 రోజుల తరవాత 5 కిలోల ఫోరేట్ 10జి గుళికలు (లేదా) 10 కిలోల కార్బోఫ్యూరాన్ 3జి గుళికలు వేయడం ద్వారా వరి లో వచ్చు కాండం తొలుచు పురుగు, ఉల్లికోడు మరియు ఆకుచుట్టు పురుగులను నివారించవచ్చు.
- అసాధారణంగా వర్షాలు పడి పంట ముంపుకు గురైనప్పుడు, వీలైనంత త్వరగా నీటిని తీసివేసి మరియు 20 కేజీ నత్రజని + 10 కేజీ పోటాష్ / హే. వెయ్యాలి. ఖాళీలను భర్తీ చేయడానికి లభ్యంగా వున్న నారు మడి నుంచి నారుని తీసుకోవాలి లేదా మంచి దుబ్బుల నుంచి పిలకలను చీల్చి వాడుకోవచ్చు.
- వర్షాధార పరిస్థితుల్లో/రక్ష్యక నీటి తడులు వున్న ప్రాంతాల్లో వరి పంటకు బదులు తక్కువ నీటితో పండెటువంటి జొన్న, రాగి, కొర్ర, మొక్క జొన్న, కంది, మినుము లేదా పెసర లాంటి పంటలను ఎన్నుకోవాలి.
- కాలువలకు గాని, చెరువులకు గాని నీరు రానప్పుడు, వరిని సాగు చేస్తున్న భూముల్లో ఎకపంటగా కంది (లేదా) పంటల సరళిగా పెసర/జనుము – మినుము, కొర్ర –శనగ/ మొక్కజొన్న/ మినుము / పశుగ్రస మొక్కజొన్నను సాగు చేసుకోవాలి.

ప్రత్తి

- నిర్దిష్టంగా ప్రత్తిని ఎర్ర నేలల్లో జూన్ నుంచి జులై మధ్య వరకు విత్తుకోవచ్చు మరియు నల్ల రేగడి నేలల్లో జులై నుంచి ఆగస్టు మధ్య వరకు విత్తుకోవచ్చు.
- బీటీ ప్రత్తి సంకర రకాల్లో విత్తన మోతాదు; 0-75 కేజీ – 1.0 కేజీ / ఏకరాకు.
- కాయ తొలిచే పురుగుల్లో బీటీ కి నిరోధక శక్తిని పెంచుకోకుండా వుండాలంటే రైతులు బీటీ పొలంచుట్టు సాధారణ ప్రత్తిని లేదా కంది పంటను తప్పనిసరిగా రెఫ్యుజీగా విత్తుకోవాలి.
- నీటి వసతి లేనప్పుడు ప్రత్తిని తేలికపాటి ఎర్ర నేలల్లో సాగు చెయ్య వద్దు
- ప్రత్తిని ఒకే పంటగా కాకుండా, పెసర / మినుము + ప్రత్తి 2:1 లేదా కంది + ప్రత్తి 6: 1 లేదా 8: 1 నిష్పత్తిలో సాగు చేయాలి.
- ప్రత్తి విత్తనం మీద పీచుని తొలగించడానికి, కేజీ విత్తనానికి 80-100 మిలి సల్ఫ్యూరిక్ ఆమ్లముతో 2-3 నిమిషాలు శుద్ధి చేయాలి. తరువాత 2-3 సార్లు నీటితో భాగా కడిగి ఆమ్లాన్ని తొలగించాలి. తప్పని సరిగా సున్నపు నీటితో కడిగి తటస్థీకరించాలి.
- ప్రత్తిలో కలుపు నివారణకు విత్తనం విత్తిన వెంటనే పెండిమిథాలిన్ అనే కలుపు మందును ఎకరానికి 1లీటర్ మరియు ప్రత్తి విత్తిన 20-25 రోజులకు క్విజలాపాప్ఎథైల్ 400 మి.లీ + పైరితాయోబ్యాక్ సోడియం 200 మి.లీ పిచికారి చేయాలి. ప్రత్తి తొలి దశలో పవర్ వీడర్స్ తో గాని లేదా మినీ ట్రాక్టర్ తో గాని అంతర కృషి చేసుకోవాలి.
- ప్రత్తిలో ఎకరానికి 4 టన్నుల పశువుల ఎరువును వేయవలసి వుంటుంది. అమెరికన్ రకాలకు ఎకరానికి 36 కిలోల నత్రజని, 18కిలోల భాస్వరం మరియు 18కిలోల పొటాష్ , అలాగే హైబ్రీడ్స్ ప్రత్తిలో ఎకరానికి 48 కిలోల నత్రజని, 24 కిలోల భాస్వరం మరియు 24కిలోల పొటాష్ నిచ్చేఎరువులను వాడుకోవాలి. బి.టి హైబ్రీడ్స్ కి 25 శాతం అధికంగా నత్రజని ఎరువులను వాడవలసి వుంటుంది. మొత్తం భాస్వరం ఎరువును ఆఖరి దుక్కిలో వేయాలి, నత్రజని మరియు పొటాష్ ఎరువులను మూడు సమభాగాలుగా విభజించి ప్రత్తి విత్తిన 30, 60, 90 రోజుల్లో వేయవలసి వుంటుంది.
- ప్రత్తి విత్తిన 45 మరియు 75రోజుల సమయంలో మెగ్నీషియం పోషక లోప నివారణకు మెగ్నీషియం సల్ఫేట్ ను లీటర్ నీటికి 10 గ్రా,, కలిపి పిచికారి చేయాలి.
- ప్రత్తిలో జింక్ లోపాన్ని గమనించిన వెంటనే లీటర్ నీటికి 2 గ్రా, జింక్ సల్ఫేట్ కలిపి వారం రోజుల వ్యవధిలో రెండు సార్లు పిచికారి చేయాలి. అలాగే ప్రతి మూడు సంవత్సరాలకు ఒక్కసారి ఆఖరి దుక్కిలో ఎకరానికి 20 కిలోలు జింక్ సల్ఫేట్ వేయాలి.
- ప్రత్తి విత్తిన 60 మరియు 90 రోజుల సమయంలో బోరాన్ పోషక లోప నివారణకు బోరాక్స్ ను లీటర్ నీటికి 1.5 గ్రా,, కలిపి వారం రోజుల వ్యవధిలో రెండు సార్లు పిచికారి చేయాలి.

- పైరు బెట్టకు గురి అయినప్పుడు 2 శాతం యూరియ లేదా 1 శాతం నీటిలో కరిగే ఎరువులైన 19-19-19 లేదా 20-20-20 లేదా పొటాషియం నైట్రేట్ పిచికారి చేయాలి.
- ఏదైనా అనుకోని పరిస్తితుల్లో భారీ వర్షాలకు ప్రత్తి నీటి ముంపుకు గురైనప్పుడు రైతులు మొదటిగా చేయవసలింది, పొలంలోని నీరు అంతా బయటికి పంపడం మరియు ఎకరానికి 20 కిలోల యూరియ + 10 కిలోల పోటాష్ ఎరువులను వాడాలి. పొలం ఆరిన వెంటనే అంతర కృషి చేసి 1 శాతం పొటాషియం నైట్రేట్ ద్రవనాన్ని పిచికారి చేయాలి
- రసం పీల్చే పురుగుల నివారణకు ఎకరానికి 10 పసుపు మరియు నీలి రంగుఅట్టలు పెట్టాలి.
- రసం పీల్చే పురుగుల నివారణకు మొదటిగా లీటర్ నీటికి 5 మీ.లీ వేప నూనె ౩౦౦౦ పి.పి.యం పిచికారి చేయాలి.

మొక్క జొన్న

- రైతులందరూ మొక్క జొన్న విత్తనాలను యంత్రం ద్వారా వెద పెట్టు కొనట్లు అయితే ఖర్చు తగ్గుతుంది.
- వేసవిలో లోతు దుక్కులు చేసుకోవాలి
- మొక్క జొన్న విత్తనం సిఫార్సు చేసిన సమయంలో (జూన్ 15 నుంచి 15 జూలై) విత్తుకోవాలి. ఏదైనా అనుకోని పరిస్థితుల్లో వర్షాలు ఆలస్యము అయినప్పుడు తక్కువ రోజులకు వచ్చే మొక్క జొన్నరకాలను ఎంపిక చేసుకొని నీటి తడులు ఇచ్చే ప్రాంతాలల్లో ఆగష్టు మొదటి వారం వరకు విత్తు కోవచ్చు.
- ఎకరానికి మొక్క జొన్న హైబ్రీడ్స్ అయితే 7-8 కిలోలు, 3-4 కిలోల స్వీట్ కార్న్ , 5 కిలోల పాప్ కార్న్ విత్తనం సరిపోతుంది.
- మొక్క జొన్నలో వచ్చే కత్తెర పురుగు రాకుండా ఉండేందుకు సైయన్ట్రనిలిప్రోల్ + థయోమిథాక్సామ్ 4 మీలీ /కేజీ విత్తనానికి కలిపి విత్తన శుద్ధి చేసుకోవాలి.
- మొక్క జొన్నలో వచ్చే కత్తెర పురుగు నివారణకు మరియు ఉనికి తెలుసుకోవడానికి ఎర పంటగా పశుగ్రాస మొక్కజొన్న పంటను మొక్కజొన్న పైరు చుట్టు విత్తుకోవాలి. అలాగే పురుగు ఉనికి తెలుసుకోవడానికి లింగాకార్షక బుట్టలలను హెక్టారుకు 25 చొప్పున అమర్చుకోవాలి.
- మొక్కజొన్నలో కలుపు నివారణకు విత్తనం విత్తిన వెంటనే అట్రాజిన్ అనే కలుపు మందును ఎకరానికి 1 కిలో పిచికారి చేయాలి మరియు మొక్కజొన్న విత్తిన 20-25 రోజులకు ఆకు జాతి కలుపు నివారణకు 2,4 డి ఎకరానికి 400 గ్రా,, (లేదా) టింబ్రోటియాన్ (లాడీస్) ఎకరానికి 115మీ.లీ మందును కలుపు మీదపడేవిధంగా పిచికారి చేయాలి.
- మొక్కజొన్నలో వచ్చే కత్తెర పురుగు నివారణకు ఇమామెక్టి న్ బెంజోయేట్ ౦.4 గ్రా,, లేదా స్పినోసాడ్ ౦.3 మీ.లీ లీటర్ నీటికి కలిపి మొక్క ఆకుల సుడుల్లో పడేవిధంగా పిచికారి చేయాలి. మాస్కులను మరియు రక్ష్యక దుస్తులను వాడి పిచికారి చెయ్యాలి.

వేరు శనగ

- వేసవి లోతు దుక్కులు "సబ్ సాయిలర్" లేదా "చిసల్" నాగలితో చేయడం వలన, భూమి లోపల గట్టిగా వుండే పొరను పగల గొట్టవచ్చు, దీని ద్వారా వర్షాలు కురిసినప్పుడు వర్షపు నీరు భూమిలోకి బాగా ఇంకి భూమిలోనీటిని పట్టివుంచే శక్తి పెరుగుతుంది .
- రైతులు వేరుశనగ రకాలను ఎంపిక చేసుకొనే సమయంలో బెట్టను తట్టుకొని, అధిక దిగుబడినిచ్చే రకాలైన కదిరి-9, కదిరి హరిత్రాంధ్ర, అనంత, గ్రీష్మ, నారాయణి, అభయ, ధరణి, ఐ.సి.జి.వి. 91114, కదిరి అమరావతి, కదిరి చిత్రావతి మొదలగు రకాలను ఎంపిక చేసుకోవాలి.
- విత్తన కొరత వలన వేరుశనగ విత్తనాలు రైతులకు లభ్యం కానప్పుడు, వేరుశనగ పంటకు ప్రత్యామ్నాయ పంటలుగా మొక్కజొన్న, రాగి, పెసర మొదలగు పంటలను ఎంపిక చేసుకొని సాగుచేసుకోవాలి.
- రైతులు వేరుశనగ విత్తనం విత్తే సమయంలో 2-3 రోజుల సరాసరి వర్షపాతం 50 మీ.మీ ఉన్నపుడే మాత్రమే వేరుశనగ విత్తనం విత్తుకోవాలి. అలాగే రైతులు గుర్తు పెట్టుకోవలసిన మరొక విషయం, వేరుశనగను వర్షాలు కురిపిన వెంటనే (జూన్ మాసంలో) మరియు ఆలస్యంగా అంటే ఆగష్టు మొదటి వారంలో విత్తనం విత్తుకోవద్దు. అలా చేయడం వల్ల దిగుబడి సమస్యలు వస్తాయి.
- వేరుశనగ విత్తిన 20-30 రోజుల తరవాత, ప్రతి 3.6 మీటర్స్ కి ఒక్క గొడ్డు సాలు చేసినట్లు అయితే భూమిలో తేమ ఎక్కువ రోజులు ఉంచవచ్చు,
- వేరుశనగలో ఒక్క కిలో విత్తనానికి 1 మీ.లీ ఇమిడాక్లోప్రిడ తో విత్తన శుద్ధి చేసిన వెంటనే మరల ఒక్క కిలో విత్తనానికి 1 గ్రా,, టెబ్యూకొనజోల్ (లేదా) 3గ్రా, మాంకోజెబ్(లేదా) 10 గ్రా,, ట్రైకోడర్మ విరిడితో విత్తన శుద్ధి చేయడం వలన వేరుశనగ మొదటి దశలో వచ్చే రసం పీల్చే పురుగులు, కాడం కుళ్ళు తెగులు మరియు కాండం కుళ్ళు వైరస్ తెగుళ్ళును అరికట్టవచ్చు.
- వేరుశనగ పొలం చుట్టు రక్షక పంటగా సజ్జ/జొన్న పంటలను 2-3 వరసలు విత్తినట్లు అయితే కాండం కుళ్ళు వైరస్ తెగుళ్ళును వ్యాప్తి చేసే రసం పీల్చే పురుగులైన తామరపురుగుల వ్యాప్తిని అరికట్ట వచ్చు.
- వేరుశనగ పండించే ప్రాంతాలల్లో లభ్యం అయ్యే విత్తనం ఎదపెట్టు గొర్రును బట్టి వేరుశనగ లో అంతర పంటగా కంది పంటను 7:1 / 11:1/15:1 నిష్పత్తిలో సాగు చేసుకోవాలి.
- రైతులందరూ వేరుశనగ విత్తనాలను కూలీల ద్వారా కాకుండా యంత్రం ద్వారా వెద పెట్టు కొనట్లు అయితే సాగు ఖర్చు తగ్గుతుంది.
- జీవన ఎరువులైన (బయో ఫెర్టిలైజర్స్) రైజోబియం, ఫాస్ఫోబాక్టీరియా, పోటాష్బాక్టీరియా,వి.ఎ.యమ్ మొదలగు జీవనఎరువులను వాడి ఎరువుల పైన పెట్టె ఖర్చును తగ్గించు కోవచ్చు.
- వేరుశనగ పండించే పొలాల్లో వర్షపు నీటి కుంటలను ఏర్పాటు చేసుకున్నట్లైతే, వేరుశనగ పంట కీలక దశలో డ్రిప్ (లేదా) స్ప్రింక్లర్స్ ద్వారా నీటి తడులు ఇచ్చినట్లు అయితే దిగుబడులు బాగా పెరుగుతాయి. పైరు బెట్టకు

గురి అయినప్పుడు 2 శాతం యూరియ లేదా 1 శాతం నీటిలో కరిగే ఎరువులైన 19-19-19 or 20-20-20 or పొటాషియం నైట్రేట్ పిచికారి చేయాలి.

- వేరుశనగలో దిగుబడులు తగ్గకుండా పంట మొదటి దశ నుంచే సమగ్ర సస్య రక్షణ పద్ధతులు పాటించినట్లు అయితే పురుగుల ఉధృతిని తక్కువ ఖర్చుతో తగ్గించవచ్చు.

కంది

- కంది రకాలను సాగు చేస్తున్న భూములను బట్టి ఎంపిక చేసుకోవాలి. తేలిక పాటి నేలలకు మధ్యస్త కాలపరిమితి గల రకాలైన పి.ఆర్.జి. 176, పి.ఆర్.జి. 158,ఎల్.ఆర్.జి మరియు ఐ.సి.పి.ఎల్ 84031 వంటి రకాలను ఎంపిక చేసుకోకాలి. బరువు నేలలకు మధ్యస్త నుంచి ఎక్కువ కాలపరిమితిగల రకాలైన ఎల్.ఆర్.జి. 41, ఐ.సి.పి.ఎల్ 84031, ఐ.సి.పి.ఎల్ 87119, బి.స్.మ్.ఆర్. 786 మరియు ఎల్.ఆర్.జి.-52వంటి రకాలను వ్యవసాయ పరిశోధన క్షేత్రమం, కె.వి.కె. మరియు వ్యవసాయ శాఖ నుంచి పొందవచ్చు.
- కందిలో అంతర పంటలుగా కొర్ర + కంది (5:1) (లేదా) సజ్జ + కంది (2:1) (లేదా) ఆముదం + కంది (2:1) (లేదా) జొన్న + కంది (2:1) మొదలగు పంటలను ఎంపిక చేసుకోవాలి.
- కందిలో ఒక్క కిలో విత్తనానికి కార్బెండిజిమ్ 1 గ్రా,, తో విత్తన శుద్ధి చేసిన వెంటనే మరల ఒక్క కిలో విత్తనానికి 10 గ్రా,, విరిడితో విత్తన శుద్ధి చేయడం వలన కందిలో వచ్చు ఎండు తెగులును నివారించవచ్చు.ట్రైకోడర్మ వీరిద ని వ్యవసాయ శాఖకు సంబంధించిన జీవనియంత్రణ ప్రయోగ శాలలు ద్వారా పొందవచ్చు.
- వర్షాలు జులైలో కురిసిన వెంటనే కందిలో అంతర పంటలుగా వేరుశనగ (లేదా) సజ్జ (లేదా) జొన్న పంటలను సాగుచేయడం వలన రైతుకు ఆదాయం పెరుగుతుంది. ఎప్పుడైనా వర్షాలు ఆగష్టు మాసంలో కురిస్తే కందికి బదులు పెసర, బొబ్బర్లు, ఉలవలు, పశు గ్రాసంగా జొన్న లేదా సజ్జ పైరులను విత్తుకోవాలి. వర్షాలు సెప్టెంబర్ తరవాత కురినట్లు అయితే కందికి బదులు బొబ్బర్లు, ఉలవలు, పశు గ్రాసం జొన్న లేదా సజ్జ పైరులను ఎంపిక చేసుకోవాలి.

నువ్వులు

- నేలలో లభ్యమైయే తేమనుబట్టి రైతులు జూన్ 30 వ తేది వరకు నువ్వులను విత్తుకోవచ్చు. ఆధిక దిగుబడినిచ్చే హిమ, శారద (ఎలమంచిలి 66), ఎలమంచిలి 17 వంటి రకాలను ఎంపిక చేసుకొని విత్తుకోవచ్చు. నీటి లభ్యత ఉన్నఎడల విత్తిన 30 రోజులకు నీటి తడులు ఇవ్వాలి.

పెసర మరియు మినుములు

- పల్లాకు తెగులును తట్టుకొనే రకాలను సాగు చేసుకోవాలి

  పెసర: ఎల్.జి.జి 460, ఎల్.జి.జి 450, ఐ.పి.యం 2-14

  మినుము: టి.బి.జి 104, పి.యు 31, జి.బి.జి 1 మరియు ఐ.పి.యు 2-43

- రైతులు వ్యవసాయ పరిశోధన కేంద్రం, కృషి విజ్ఞాన కేంద్రం, రాష్ట్ర వ్యవసాయ శాఖ మరియు ఇతర ప్రసిద్ధ సంస్థల వంటి నమ్మకమైన కేంద్రాల నుండి విత్తనాలను సేకరించుకోవాలి .
- ఖరీఫ్ కాలంలో పప్పు ధాన్యాలను జూన్ 15 నుండి జూలై 15వ తేది వరకు 15-16 కిలో / హె పెసరకు మరియు 18- 20 కిలో/ హె మినుముకు విత్తన మోతాదుతో 30 × 10 సెం. మీ దూరంతో విత్తుకోవచ్చు.
- పంట విత్తుకొనే 24-48 గంటల ముందుగా ఒక కిలో విత్తనానికి ఇమిడాక్లోప్రిడ్ 600 ఎఫ్. ఎస్ @ 5 మి.లీ లేదా థయోమిథాక్సిమ్ 70 డబ్ల్యూ. ఎస్ @ 5 గ్రా మరియు కాప్టన్ / థైరమ్ / కార్బన్‌డిజిమ్/మంకోజెబ్ @ 2.5 గ్రా . కలిపి విత్తనశుద్ధి చేయాలి. పంట విత్తుకొనే ఒక గంట సేపు ముందు రైజోబియం కల్చరును విత్తనంతో కలిపి విత్తుకోవాలి.
- పప్పు ధాన్యాలకు 20 కిలోల నత్రజని మరియు 50 కిలోల భాస్వరం ఎరువులను హెక్టారుకు వాడాలి.
- పైరు విత్తిన 20 రోజులకు మరియు 30 రోజులకు అంతరకృషి చేయాలి. పైరు విత్తిన 30 రోజులకు మరియు 50 రోజులకు, కీలక దశలైన పూత మరియు కాయ ఏర్పడే దశలో నీటి తడులు ఇవాలి.
- వర్షాలు అధికమై, నేలలో తేమ ఎక్కువగా ఉన్న పరిస్థితుల్లో అదనపు నీటిని వీలైనంత త్వరగా తీసివెయ్యాలి పోషకాలు లభ్యమవడానికి అదనపు నీటిని తీసివేసిన తరువాత 4-5 కిలోల నత్రజని హెక్టారుకు అందించాలి . 1 శాతం పొటాషియం నైట్రేట్ లేదా 1 శాతం నీటిలో కరిగే ఎరువులైన 19-19-19 లేదా 20-20-20 లేదా 21-21-21 పిచికారి చేయాలి. ఇనపధాతు లోపానికి 0.5 % ఫెర్రస్ సల్ఫేట్ ను పిచికారి చేయాలి. బెట్ట పరిస్థితుల్లో 1 శాతం పొటాషియం నైట్రేట్ ను పిచికారి చేయాలి.
- జులై రెండవ పక్షం దాటి ఆలస్యంగా విత్తెటట్లుయితే పెసర మరియు మినుమును ఏక పంటగా విత్తుకోకూడదు. ప్రత్తి పంటతో కొంచం ఎక్కువ విత్తన మోతాదుతో మినుము / పెసర (1:1) లేదా కంది మరియు మినుము / పెసర (1:7) నిష్పత్తితో అంతర పంటగా విత్తుకోవాలి.

మొదటి పంటగా చిరు ధాన్యాలు

- శనగ పంట సాగు చేసే ప్రాంతాలలో రైతులు శనగ పంటకు ముందు కొర్ర పంటను సాగు చేయవచ్చు.
    - ఖరీఫ్ లో కొర్ర పంటను మరియు రబీలో శనగ పంటను సాగు చేసుకోనవచ్చు.
- వర్షాకాలం ఆలస్యం కావడం వల్ల జులై నెల తరువాత జొన్న, సజ్జ, కొర్ర మరియు పప్పు ధాన్యాలైన పెసర, మినుము, ఉలవలు, అలసంద మరియు నోయచిక్కుడు వంటి పంటలను ప్రత్యామ్నాయ పంటలుగా సాగు చేసుకోనవచ్చు
- పొలాన్ని ఖాళీగా ఉంచే బదులుగా నల్లరేగడి నేలల్లో తక్కువ కాపరిమితి గల స్వల్పకాలిక కొర్ర ఎస్.ఐ.ఏ 3222 (గరుడ) రకంతో మొదటి పంటగా సాగు చేసుకోనవచ్చు.

□□□□□□□□□□□□

జీడి మామిడి: జూన్ /జులై నెలలో కత్తిరింపులు (ప్రూనింగ్) మరియు దున్నుకోవడం వంటివి పాటించాలి .

కొబ్బరి :

- వార్షిక పంటలైన పసుపు, అల్లం, కంద, చెమదుంప కాలానికి అనువైన కూరగాయలు, పప్పు ధాన్యాలు మరియు పేరుశనగ పంటలను 5 సంవత్సరాలు కంటే తక్కువ వయసు గల తోటలల్లో సాగు చేసుకోనవచ్చు.
- అధిక వయసు గల తోటల్లో మరియు కాయ దశలో ఉన్న తోటలల్లో కోకో, అరటి, మిరియాలు, అనాస , బొప్పాయి మరియు హెలికొనియా (చిలకపుష్పాలు) ఉత్తమమైన అనువైన అంతర పంటలు సాగు చేసుకోనవచ్చు.
- వ్యవసాయ ఉత్పత్తుల రవాణా మద్దతు కోసం ప్రభుత్వం ప్రారంభించిన "కిసాన్ రాత్" రైతులందరు తమ మొబైల్ చరవానిలలో ఎక్కించుకొని వుపయోగించుకోవాలి .

ఆయిల్ పామ్

- తక్కువ వయసు గల తోటల్లో కూరగాయలు, పొట్టి అరటి రకాలు, పూల మొక్కలు, మిరప, అల్లం, పసుపు మరియు అనాస పంటలను అంతర పంటలుగా సాగు చేసుకోనవచ్చు.
- అధిక వయసు గల తోటల్లో మరియు కాయ దశలో ఉన్న తోటల్లో కోకో, మిరియాలు వంటి పంటలను అంతర పంటలుగా సాగు చేసుకోనవచ్చు.
- కూలీల కొరతను అధిగమించడానికి ఆయిల్ పామ్ కొత కోసే కర్రలను వాడుకోవచ్చు.

మామిడి

- పండు ఈగ నివారణకు లింగాకర్షక బుట్టలను హెక్టారుకు 12 చొప్పున అమర్చాలి.

నిమ్మ

- మొదటి జల్లులు వచ్చిన తరువాత, పచ్చి రొట్ట పంటలను నిమ్మ తోటలో అంతర పంటగా సాగు చేసుకోనవచ్చు.
- పచ్చి రొట్ట పంటలు 50 శాతం పూత దశలో ఉన్నపుడు నెలలో కలియదున్నాలి.
- కొత్తగా ఏపుగా పెరిగిన పంటపై సూక్ష్మపోషకాల పిచికారి అవసరం ఉంటుంది.
- గజ్జి తెగులు (కాంకర్ మచ్చ) నివారణకు కాపర్ ఆక్సీక్లోరైడ్ 30 గ్రా. మరియు స్ట్రెప్టోసైక్లిన్ 1 గ్రా. / 10 లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలి.
- ముందు జాగ్రత్త చర్యలుగా కొత్తగా ఏపుగా పెరిగిన పంటపై ఆకు ముడత పురుగు నివారణగా కార్టప్ హైడ్రో క్లోరైడ్ 1 గ్రా. / లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలి. బంక తెగులు నివారణకు కార్బండిజిమ్ @ 1 గ్రా./ లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలి.

టమాట

- మే మరియు జూన్ మధ్యలో ప్రొట్రే పద్ధతిని (రంధ్రాలతో కూడిన ప్లాస్టిక్ ట్రేలను) ఉపయోగించి సంకర జాతి రకాలైన ఆర్కా అభేద్, ఆర్కా సామ్రాట్ మరియు ఆర్కా రక్షక్ వంటి రకాలను సాగు చేయటం ద్వారా నారు కుళ్ళు తెగులను నివారించవచ్చు.

- విత్తన మోతాదు : ఎకరాకు సూటి రకాలకు 200 గ్రా. సంకరజాతి రకాలకు 60-80 గ్రా. విత్తనం సరిపోతుంది.
- రసం పీల్చే పురుగుల బెడద తట్టుకునే విధంగా ఇమిడాక్లోప్రిడ్ 5 గ్రా./ కిలో విత్తనానికి పట్టించి విత్తుకోవాలి.

వంగ

- మే మరియు జూన్ మధ్యలో ప్రొట్రే పద్ధతిని (రంధ్రాలతో కూడిన ప్లాస్టిక్ ట్రేలను) ఉపయోగించి అర్కా ఆనంద్ మరియు విఎన్.ఆర్ 51 వంటి రకాలను సాగు చేయటం ద్వారా నారు కుళ్ళు తెగులను నివారించవచ్చు.
- విత్తనాల కొరకు కృషి విజ్ఞాన కేంద్రం, కొండెంపూడి, విశాఖపట్నం మరియు ఐ.ఇ.హెచ్.ఆర్, బెంగళూరు వారిని సంప్రదించండి.
- విత్తన మోతాదు: ఎకరాకు సూటి రకాలకు 260 గ్రా. సంకరజాతి రకాలకు 120 గ్రా. విత్తనం సరిపోతుంది.
- రసం పీల్చే పురుగుల బెడద తట్టుకునే విధంగా ఇమిడాక్లోప్రిడ్ 5 గ్రా./ కిలో విత్తనానికి పట్టించి విత్తుకోవాలి.

పశుసంవర్ధక, పాడిమరియుమత్స్య□□□□□□□□□□□□□□:

పశువులు, గొర్రెలుమరియుమేకలు:

- పచ్చిగడ్డికొరతఉంటేపశువులనుపోషించడానికిసైలేజ్, ఎండుగడ్డిమరియుపంటఅవశేషాలనువాడండి.
- ఖరీఫ్సీజన్లోపాడిజంతువులకుపచ్చిపశుగ్రాసంలభ్యతకోసంహైబ్రిడ్నేపియర్ CO-4 మరియుమల్టీకట్పశుగ్రాసంరకాలు COFS-29/31 వంటివిపెంచుకోవాలి.
- షెడ్లలోగాలిప్రసరణకుసరైనవెంటిలేషన్నిర్వహించాలి.
- పగలువేళలోపచ్చిపశుగ్రాసం/పచ్చిగడ్డివంటివిమేతగావేయాలిఅదేరాత్రివేళల్లోఎండుగడ్డివంటివిమెత్తగావేయాలి.
- ఈ వేసవినెలల్లోజంతువులలోవేడిఒత్తిడికనిపిస్తుంది.పశువులకురోజంతాఅందుబాటులోఉన్నస్వచ్ఛమైనతాగునీటినిఅందించాలి.జంతువులమేతలోఖనిజమిశ్రమాన్నికలిపిఅందించాలనిసూచించారు.
- జొన్న, మొక్కజొన్న, రాగి, సజ్జ, విరిగినవిత్తనంమరియుపప్పుధాన్యాలుమరియుఆయిల్కేక్లవంటి కోవిడ్-19 పరిస్థితిలోమేతలభ్యతలోకొరతఉన్నందునస్థానికంగాలభించేపదార్థాలతోమేతనుసిద్ధంచెయ్యాలిఅదేవిధంగాఅనారోగ్యంతోఉన్నజంతువులనుగుర్తించివాటినినిర్బంధించేషెడ్లనుపరిశుభ్రంగాఉంచాలి

కోళ్ల పెంపకం

- వేసవిలో గరిష్ట ఉష్ణోగ్రతల నుండి కోళ్ళను సంరక్షించుటకు రోజు వాటికి వేసే దానాలో లేదా త్రాగే నీళ్ళలో వత్తిడిని తగ్గించే ప్రోబయాటిక్స్ కలిపి వాటికి ఇవ్వాలి.
- అజోలా పెంచి ప్రత్యామ్నాయ దానా లేదా ఆహారంగా కోళ్ళకు వేయచ్చు.
- మొక్కజొన్న మరియు సోయబీన్సు కొరతగా ఉంటే దానాలో నూకలు లేదా సజ్జలు (30%- 40%), పత్తి గింజ పిండి (10-12%), ఆవ గింజ పిండి (5-8%) రోజు వారి ఆహారంలో దాణాగా ఉపయోగించవచ్చు.
- కోళ్ల ఉత్పత్తులైన గుడ్లు, చికెన్ నిత్యావసర వస్తువుల దుకాణంలో లభ్యమయ్యే విధంగా వారితో అనుసంధానం చేసుకోవాలి
- ఇప్పటి కరోన పరిస్థితిలో గుడ్లు, చికెన్ తినకూడదని వస్తున్న సందేహాలకు, అనుమానాలకు తావీయకుండా అన్ని గవర్నమెంట్ విభాగాలు గుడ్లు, చికెన్ ఆహారంలో తీసుకుంటే వచ్చే ప్రయోజనములు, పోషక విలువల గురించి విరివిగా వినియోగదారులకు తెలియ పరచాలి. దీనివలన కోళ్ల ఉత్పతులు ధర పడిపోకుండా కోళ్ళు పెంచే రైతులకు ఉపయోగకరంగా ఉంటుంది.
- కోళ్ల ఉత్పతులను చక్కగా శుభ్రపరచి, గ్రేడ్ చేసుకుని, పాకింగ్ చేసి, పాకెట్ మీద ఉత్పత్తి అయిన తేది, వినియోగించుకొనవలసిన గడువు తేది, గుడ్డు బరువు, మాంసకృత్తులు మరియు ఫాస్ఫో లిపిడ్ శాతం పొందు పరచుట వలన వినియోగదారుల నమ్మకత్వాన్ని పొందవచ్చు.
- కోళ్ళను ఒక ప్రదేశం నుండి కోళ్ల విక్రయ కేంద్రాలకి చేరవేసేటప్పుడు వాహనాలు తలుపులతో మూసి లోపల వాటికి కావాల్సిన వాతావరణమును ఉష్ణోగ్రత, వెలుతురు, ఆక్సిజన్ శాతం మొదలైనవి చూసుకుని సరఫరా చేయడం వల్ల వినియోగదారుల్లో కరోన గాలి ద్వారా వ్యాపిస్తుందన్న భయంతో వినియోగించకుండా ఉన్న వినియోగదారులకి భద్రత కలిగించవచ్చు.
- విలువ ఆధారిత ఉత్పత్తుల వినియోగం పెంచుటకు చేతులతో కాకుండా ఆటోమాటిక్ పాకింగ్ యంత్రములను ఉపయోగించి పాకింగ్ చేసి, బ్రాండింగ్ ద్వారా మార్కెట్లోకి సరఫరా చేయడం వల్ల వినియోగదారులను ఆకర్షించి అధిక ఉత్పత్తులను విక్రయించవచ్చు.
- డాక్టర్స్, ఆరోగ్య సంరక్షణ కేంద్రాలు, క్రీడాకారులు, సామజిక నేతలు ద్వారా గుడ్లు, కోళ్ళు ఆహారంలో తీసుకోవటం వల్ల కలిగే ప్రయోజనాలను విస్తారంగా మీడియా ద్వారా తెలియజేయటం వల్ల వినియోగాన్ని పెంపొందించవచ్చు.
- వేసవిలో గరిష్ట ఉష్ణోగ్రతల వల్ల కోళ్లలో వచ్చే కొత్త కోట వ్యాధి మరియు ఇతర వైరస్ వ్యాధుల నుండి కాపాడటానికి కోళ్ల షెడ్ లోని కోళ్ళు అన్నిటికి ఒకసారే టీకాలు వేయించాలి.